

జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి (వార్త 5లో)


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 14 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6


### పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసే

## ప్రక్రియ వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెలలో అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తన ఛాంబర్ లో పోడు భూములపై అటవీ,రెవెన్యూ,గిరిజన సంక్షేమ శాఖల అధికారులచే జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అర్హులైన వారికి పోడు భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అటవీ సంపదనను కాపాడాల్సిన బాధ్యతను గుర్తెరిగి అధికారులు ఇకపైన అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో డి.ఎఫ్.ఓ.రాం బాబు,మిర్యాలగూడ అర్.డి.ఓ.చెన్నయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అందరివాడు



**సూర్యాపేట ఫిబ్రవరి 13 మనం ప్రతినిధిః**
కులం... మతం....
ఏదైతే ఏంది....
ఏమున్న....
ఏదిలేకున్నా....
మనసు నిండా దయ....
జాలి గుణం కలిగి ఉండే
వారు అందరివాడిగా
నిలుస్తు పేద.... సాధ....
అనే బేధం లేకుండా
అందరి మనుసుల్లో...
ఫిదగా 6లో...



**–మనసున్న మనిషి.....**
**మన శనగాని**
**–పేదలను ఆదుకునే గుణం...**
**రాంబాబు నైజం**
**–అటు రాజకీయం....**
**ఇటు ఆపన్న హస్తం**
**– గెలిచినా ఓడినా..... జనమే**
**తన బలం అంటున్న వైనం**



## యదేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా

### – ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు
### – చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు



**అనంతగిరి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** అనంతగిరి మండలంలో మట్టి మాఫియా యదేచ్చగా రెచ్చిపోతుంది కొండలను సైతం పిండి చేస్తూ యదేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా శివారులో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టి దందా కొనసాగిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు జిల్లాల పునర్విభజన లో భాగంగా అనంతగిరి గ్రామం మండల కేంద్రంగా రూపుదిద్దుకుంది మండల శివారులోని భూములకు ధరల డిమాండ్ పెరగడంతో రియల్టర్లు గుట్టలను సైతం వదలడం లేదు గుట్టల్లో వెంచర్లు వేస్తూ కొండలను పిండి చేస్తున్నారు రియల్టర్లు ఆగడాలకు కొండలు కనుమరుగై పోతున్నాయి

**ప్రభుత్వ భూములను వదలని అక్రమార్కులు....!**

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా లోని ప్రభుత్వ భూములను సైతం అక్రమార్కులు వదలడం లేదు గ్రామ శివారులోని పట్టా భూముల ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది మట్టి రియల్టర్లు యదేచ్ఛగా గ్రావెల్ ను ట్రాక్టర్ లలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఒక్కొక్క ట్రాక్టర్ గ్రావెల్ కు 1200 నుండి 1500 రూపాయలు వసూలు 6లో...

### పోలీస్ కానిస్టేబుల్/ ఎస్.ఐల శారీర ధారుఢ్య

## పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### – అభ్యర్దులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు
### – 15 వ తేదీ నుండి 20 వరకు మేకల అభినవ్ స్టేడియం నందు 4790 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు
### – జిల్లా యస్.పి అపూర్వరావు

**నల్లగొండ, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి ఆదేశాల మేరకు ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన కానిస్టేబుల్/ యస్. ఐ అభ్యర్థులకు ఈ నెల 15 తేదీ నుండి 20 వ తేది వరకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా యస్.పి అపూర్వరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 4790 మంది అభ్యర్థులు అర్హత పొందినట్లు వీరిలో మహిళా అభ్యర్దులు 1388 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. అభ్యర్దులకి ఎక్కడ ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావులేకుండా దేహ దారుఢ్య పరీక్షలు జరిగే గ్రౌండ్ మొత్తం సి.సి కెమెరాల నిఘా పెట్టమని, పోలీస్ ఎంపిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా కొనసాగుతుందని ' ఎవరైనా తప్పుడు మార్గంలో ఉద్యోగం ఇప్పిస్తామని లేదా మీకు ఉద్యోగం వచ్చేవిధంగా సహాయం చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రతీ అంశం హై టెక్నాలజీతో ముడిపడి ఉంటుందని, ట్రాన్సురెంట్గా నిర్వహిస్తున్నామని, ఎక్కడా మానవ ప్రమేయం లేకుండా అభ్యర్దులకి ఎక్కడ ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావు లేకుండా ఆర్ఎఫ్ఐడి (రేడియం ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ రీడర్) ద్వారా నిర్వహిస్తున్నాం. ప్రతీబ్యాచ్ ఎంపిక ప్రక్రియ జరిగే సమయంలో ప్రతీ అంశం సి.సి కెమెరాల్లో రికార్డు అవుతుందని, దాన్ని భద్రపరుస్తామని, భవిష్యత్తులో ఏవైనా విమర్శ లు వస్తే సి.సి పుటేజీ 6లో...

# పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## – రాజ్యసభ ఎంపి బడుగుల లింగయ్య, చిరుమర్తి



**కేతేపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి,కొండకిందిగూడెం,కొత్త పేట గ్రామాల లో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారితో కలిసి శంకుస్థాపన చేసిన రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ఈ సందర్భంగా ఎంపి బడుగుల మాట్లాడుతూ....కేసీఅర్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుంది.దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయి.ఢిల్లీ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం.కెసిఆర్ సారథ్యంలో మంత్రి జగదీష్ రెడ్డి గారి సహకారంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకత్వంలోనే మీ గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.పేద ప్రజల కోసం నకిరేకల్ లో వంద పడకల ఆసుపత్రిని సాధించిన ఘనత చిరుమర్తి లింగయ్యకే దక్కుతుంది.కేసీఆర్ పాలనలో ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు వరంలా ఉన్నాయి.దేశానికి అన్నంపెట్టే రైతు అవస్థలు పడొద్దనే ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుభీమా పథకాలు ఉద్భవించాయి.తెలంగాణలో జరుగుతున్న సంక్షేమాన్ని ఓర్వలేకే బిజెపి ప్రభుత్వానికి కండ్లమంట.ప్రతిదాంట్లో తెలంగాణ రాష్ట్రంపై బిజెపి వివక్ష చూపుతుంది అని తెలిపారు.అనంతరం వివిధ కుటుంబాలకు చెందిన 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్,ఎంపిటీసీ లు,సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షుడు, గ్రామశాఖ అధ్యక్షులు,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి, నీరు, భూమిని కలుషితం చేసే రసాయన పరిశ్రమలను అడ్డుకుందాం

## – నెల్లికంటి సత్యం



**మునుగోడు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీల నిర్మాణాలను రాజకీయాలకతీతంగా అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు సోమవారం మండల పరిషత్ ఆవరణా లో ఫార్మా కంపెనీ వ్యతిరేక మహాధర్నా కడపత్రాన్ని అఖిలపక్ష ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడ్త ప్రాంతమైన మునుగోడు ప్రాంతంలో గత 60 సంవత్సరాలుగా కనీసం తాగునీరు లేక వేలాదిమంది అంగవైకల్యం తదితర వ్యాధిగ్రస్తులుగా అనుభవించిన ఈ ప్రజలు ఫార్మా పరిశ్రమల నిర్మాణంతో అనేక రోగాల బారిన పడక తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఈనెల 16న జరిగే మహా ధర్నా లో రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశం ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు మాదగోని అంజయ్య గౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం, బిఆర్ఎస్ మండల నాయకులు పోలగోని సైదులు గౌడ్, ఇప్పర్తి సర్పంచ్ బొజ్జ శ్రీను, నకరెకంటి యాదయ్య, తాటికొండ సైదులు, బొలుగురి లింగయ్య, ఈద శరత్ బాబు, టి వెంకటేశ్వర్లు, బొలుగురి నరసింహ ఈదులకంటి కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## – బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** సోమవారం పిఏపల్లి మండలం కోదండపురం గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా కల్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవ,చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.గత ఎనిమిది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు వివిధ రకాల సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తుంది అని,ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ వెలుగూరి వల్లపురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత, నరసింహ,తోటకూర పరమేష్,ముత్యంరావు, మైనం సంధ్యా జానయ్య, యాదాద్రి ఇన్ఫా చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, శీలం శేఖర్రెడ్డి,కడారి శ్రీను బొడ్డుపల్లి మహేందర్, కృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి దాటుతుండగా ద్విచక్ర వాహనం తగలి వ్యక్తి మృతి



**బీబీనగర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** అజాగ్రత్తగా వెళ్తున్న ద్విచక్ర వాహనం తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ కు చెందిన దేవరుప్పల బాలయ్య ఆదివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వరంగల్ – హైదరాబాద్ జాతీయ రహదారి దాటుతున్న సమయంలో అజాగ్రత్తగా తన ద్విచక్ర వాహనంతో వచ్చిన జనగామకు చెందిన శివ అనే వ్యక్తి బాలయ్యకు తగటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**త్రిపురారం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం వస్రం తండా గ్రామపంచాయతీ పరిధిలోని లక్ప్తి తండా గ్రామానికి చెందిన హైకోర్టు లాయర్ దానావత్ తారు నాయక్ దశదినకర్మకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్యక్రమంలో నాయకులు మార్తి భారత్. రెడ్డి అనుముల అనంతరెడ్డి అనుముల శ్యాంసుందర్ రెడ్డి ధనావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం చేరుకున్న డాక్టర్ విశారదన్ మహారాజ్ పాదయాత్ర



**త్రిపురారం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** డా.విశారదన్ మహారాజ్ 10,000 కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో భాగంగా...336 వ రోజు సోమవారం నల్గొండ జిల్లా, త్రిపురారం మండల కేంద్రం లో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు స్వరాజ్య పాదయాత్ర కు ఆహ్వానం పలికిశిలాఫలకం ఆవిష్కరణ అనంతరం ఆహ్వాన సభ ను నిర్వహించి మార్గ మధ్యలో మహారాజుల కాలనీ కమాన్, కంపసాగర్ గ్రామం కాలనీ కమాన్, ను ఆవిష్కరించడం జరిగింది. అందులో పాల్గొన్నవారు. శంకర్, నరేష్, నాగరాజు,శ్రీకాంత్, శీను, వెంకట్, సైదులు, అశోక్, సైదులు, నాగరాజు, రాజేష్, మహేష్, శేఖర్, వివిధ నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ప్రణీతాపింగల్ రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**బీబీనగర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సోమవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ మంచాల రవికుమార్, దేవాలయ చైర్మన్ దండెబోయిన స్వామి యాదవ్, కొండమడుగు మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు పంజాల బాల్రాజు గౌడ్, మంచాల నరహరి, పంజాల విజయ్ కుమార్ గౌడ్, అల్వాల దుర్గయ్య గౌడ్, మంచాల వెంకటస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి మార్చి 2 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు



**నల్లగొండ, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** ఈ నెల 15 నుండి మార్చి 2 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ననుసరించి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి,డి.ఈ.సి కన్వీనర్ దస్రు నాయక్ అన్నారు.సోమవారం జిల్లా పరీక్షల కమిటీ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్ లకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ పై ప్రభుత్వ లెక్చరర్ అసోసియేషన్ భవనం లో అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.భాను నాయక్, నరేంద్ర కుమార్, మహమ్మద్ ఇస్మాయిల్ , హై పవర్ కమిటీ సభ్యులు బండ ధనరాజు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, వివిధ యాజమాన్యాల ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి జగదీశ్వర్ రెడ్డి

## – గూడూరులో ఘనంగా ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి నవగ్రహా శివ ధ్వజ ప్రతిష్ట మహోత్సవం



**బీబీనగర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి నవగ్రహా, శివ ధ్వజ మహోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, ఆలయ చైర్మన్ గడ్డం బాల్ రెడ్డి మంత్రి జగదీశ్వర్ రెడ్డితో పాటు జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డిలకు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ తొర్పునూరి స్వప్నారాజశేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ రేణుక నరోత్తంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వనం వెంకటేశం, బోయపల్లి నర్సింహ రెడ్డి, జాన సత్యనారాయణ, ముష్కె జైపాల్ రెడ్డి, రాగీరు లక్ష్మీదేవిశంకర్ గౌడ్, భాషబోయిన బాలప్రసాద్, వనం శేఖర్ గౌడ్,



ఈసారపు బాల్ రాజు గౌడ్, బింగి శ్రీనివాస్, బింగి ప్రశాంతిమహిపాల్, బద్దం నర్సిరెడ్డి, బోయపల్లి రజితారాజశేఖర్ రెడ్డి, గడ్డం ఇందిరా దయాకర్ రెడ్డి, అంకర్ల అశోక్, తొర్రి కిషన్, నాయకులు సోం రమేష్, తంతరపల్లి అంజయ్య, పరమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు తప్పక హజరు కావాలి: కలెక్టర్



**సూర్యాపేట ఫిబ్రవరి 13 మనం ప్రతినిధి:** ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హజరుకావాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలతో ప్రజలు ఇక్కడికి వస్తు ఉంటారని, వారి నుండి సమస్యలను స్వీకరించి త్వరితగతిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల అధికారులు తమ తమ కార్యలయంలో ప్రతి సోమవారం ఉండాలని ఆన్‌లైన్ ద్వారా పిర్యాధు దారుడి సమస్యపై వివరణ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు హజరుకాకపోవడాన్ని గమనించి, ఇక నుండి విధిగా ప్రతి సోమవారం నిర్వహించే ఈ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులంతా హజరుకావాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లోకల్ బాడీ పాటిల్ హేమంత్ కేశవ్, రెవెన్యూ ఎస్ మోహన్‌రావు, ఆర్‌డీఓ రాజేంద్ర కూమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**భూమి పాసు పుస్తకం నమోదు**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని మఠంపల్లి మండలం, బక్కమంతులగుడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి పద్మ ఆమెకు ఉన్న వ్యవసాయ భూమి పాసు పుస్తకం నమోదు కాలేదని తెలపడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఎస్ వెంకట్రావు మఠంపల్లి ఎమ్మార్వో సాయిగౌడ్‌తో ఆన్‌లైన్ ద్వారా సంబంధిత సమస్యపై మాట్లాడారు. పద్మ భూమిని సర్వే చేయించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

**కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్**



రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమ వారం కలెక్టరేట్ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు రోజుల పాటు కార్యలయం అవరణలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, కార్యలయ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో ఇక్కడికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి కోటాచలం, వైద్యులు, సిబ్బంది పాల్గోన్నారు.

# అవయదానంతో పది మందికి ప్రాణం



**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 13 మనం న్యూస్:** మరణాంతరం సృష్టికి ప్రతిసృష్టి లాంటి అవయవదానంతో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని, అవయవదానంతో పదిమందికి ప్రాణం పోయవచ్చునని స్పందన సేవా సంస్థ కార్యకర్త గుండా వెంకటప్పయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని కుమ్మరి బజార్‌కు చెందిన మామిళ్ల పుల్లారావు స్వచ్ఛందంగా అవయవదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కోన్నారు. ఈ సందర్భంగా పుల్లారావు నుండి అంగీకార పత్రం స్వీకరించారు. స్వచ్ఛందంగా అవయవదానం ఇచ్చేవారు చరవాణి 9848159108, 8341388431 సంఖ్యలను సంప్రదించాలని కోరారు.

# పోలీస్ చేయుత చెక్ అందజేత



**సూర్యాపేట ఫిబ్రవరి 13 మనం ప్రతినిధి:** నేరేడు చర్ల పోలీస్ స్టేషన్ నందు ఎఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జానకి రాములు ఆనారోగ్యంతో మృతి చెందటంతో మృతుని కుటుంబానికి పోలీస్ చేయుత పథకం నుండి సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో మృతి చెందిన జానకిరాములు కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... మరణించి తోటి సిబ్బంది కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీస్ సంక్షేమం ద్వారా ఈ చేయుత పథకాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పథకానికి జీతం నుండి విరాళాలు అందిస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు.

**గ్రీవెన్స్‌డేకు 11 పిర్యాధులు**

ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం నిర్వహించే గ్రివెన్స్ డే కార్యక్రమంలో భాగంగా 11 పిర్యాధులు ప్రజావాణిలో అందాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రతి పిర్యాధు దారుడితో వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులను వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా కుటుంబ తగదాలు, భార్యభర్తల ఘర్షణల వలన పిల్లల భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారుతుందని, దీంతో పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగలేరని పేర్కోన్నారు.

# అర్హులందరికి బ్యాంకు రుణాలు: కలెక్టర్



**సూర్యాపేట ఫిబ్రవరి 13 మనం ప్రతినిధి:** గతంలో బ్యాంకు లోన్‌లు కేవలం పారిశ్రామిక వేత్తలకు మాత్రమే అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం ప్రతి సామాన్యులకు, రైతులు, అర్హులందరికి బ్యాంకు రుణాలు ఇస్తుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం స్థానిక మిని ట్యాంక్‌బండ్ బతుకమ్మ చౌరస్తా నుండి గాంధీ పార్కు వరకు లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ అధ్యక్షతన చేపట్టిన 2కే వాక్‌తాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గోని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బ్యాంకు కు వచ్చే వారికి తమకు కావాల్సిన సర్వీస్‌ను అందించి ఖాత దారుల మన్ననలు పొందాలని సూచించారు. ఖాతదారుల సమస్యలు పరిష్కరించి తగిన అర్హత కలిగిన వారికి బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి వారి అర్హత మేర రుణాలు ఇచ్చి ఆర్థిక అక్షరాస్యతకు తొడ్పాటు అందించాలని పేర్కోన్నారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ మాట్లాడుతూ.... ప్రజల కొరకు మాత్రమే బ్యాంకు పని చేస్తున్నాయని, బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిఎంజేజేవై, పిఎంఎస్బివై పథకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ టి కృష్ణమోహన్, డిఎఫ్ఓ సతీష్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, ఎడిఎ రామారావు నాయక్, డివైఎస్ఓ వెంకట్‌రెడ్డి, వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పాల్గోన్నారు.

# అల్ ఇండియా మహసభకు వెళుతున్న జిల్లా నాయకులు

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 13 మనం న్యూస్:** ఈ నెల 15 నుండి 18 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహసభలకు సూర్యాపేట జిల్లా ప్రతినిధులు తరలి వెళుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు మాట్లాడుతూ.... వ్యవసాయ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యల గురించి సభలో వివరిస్తానని పేర్కోన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని, 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ. 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికి ఇండ్లు, సాగుభూములు ఇవ్వాలని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ వంటి వారు హజరవుతున్నారని పేర్కోనారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పులసరి వెంకట ముత్యం, యాదగిరి తదితరులు పాల్గోన్నారు.



## రెడ్ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి13(మనం న్యూస్):** రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 26న రెడ్ల ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రెడ్డి జాగృతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి, రెడ్డి జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సురుకంటి నర్సిరెడ్డి, రెడ్డి జాగృతి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి రంగారెడ్డి, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు గార్లపాటి లింగారెడ్డి, గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాసిరెడ్డి సోమిరెడ్డి సంతాప సభ

**తిరుమలగిరి, ఫిబ్రవరి13(మనం న్యూస్):** ఎర్రజెండ చేతపట్టి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి వాసిరెడ్డి సోమిరెడ్డి అని సీపీఐ జాతీయ కౌన్సల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ మండల కార్యదర్శి , జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సోమిరెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసిరెడ్డి సోమిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించిన మొదటి నుండి కార్మిక వర్గ దృక్పథంతో కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతు గ్రామంలో మండలంలో రైతు సమస్యలపై పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడడని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి, శ్రీను, లక్ష్మయ్య, ప్రభాకర్, మల్లయ్య, ఇక్బాల్, అశోక్, శ్రీకాంత్, కొమిరెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**తిరుమలగిరి, ఫిబ్రవరి13(మనం న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని యూటీఎఫ్ కార్యాలయంలో మాదిగ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని వాగ్దానం చేసి నేటికి 9సంవత్సరాల ఆరు నెలలు అయిందని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈసమావేశంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర జాయింట్ కార్యదర్శిని వి.జానకిరాములు, రాష్ట్ర కోశాధికారి జాన్ విల్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బరపటి ప్రభాకర్, చేకూరి రమేష్, దున్న శ్యామ్, గోపి, ఉపేందర్, సైదులు, పర్వతాలు, నాగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిభిరం ప్రారంభం

**తిరుమలగిరి, ఫిబ్రవరి13(మనం న్యూస్):** మండలంలోని జలాల్‌పురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అందత్వ నివారణ కోసం కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, సర్పంచ్ కొమ్ము వెంకన్న, క్యాంప్ డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్ర, లలిత, రాధిక, సరిత, రజిత, రజిని, ఏల్లేస్, తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం మండల కమిటీ ఎన్నిక

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి13(మనం న్యూస్):** గౌడ జనహక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో శ్రీకంఠమహేశ్వర స్వామి గుడి ఆవరణలో జరిగినటువంటి మండల కమిటీ సమావేశంనకు ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్ ఆదేనుసారం పెన్‌పహాడ్ మండల అధ్యక్షులుగా బోడ పరుశరాములుగౌడ్, గౌరవ సలహాదారులుగా మేకపోతుల వెంకటరమణగౌడ్, ఉపాధ్యక్షులు చనగారి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా చామకూరి సైదులు,



కార్యదర్శిలుగా మామిడి సర్వయ్య, కుక్కడపు సైదులు, కోశాధికారిగా మామిడి వెంకన్న, గౌడ కోశాధికారిగా మామిడి వెంకటనారాయణకు నియామకక పత్రాలు అందజేశారు.

# జాతీయ సంపదను దోచుకుంటున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలి

### – సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు

**హుజూర్‌నగర్/గరిడేపల్లి,ఫిబ్రవరి13,మనంన్యూస్:** కార్పొరేట్ సంస్థలకు బీజేపీ ప్రభుత్వం దాసోహమైందని, జాతీయ సంపదను దోచుకుంటున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ విధానానికి బడ్జెట్ తార్కారణం అన్నారు. పేదలకు లబ్ది చేకూర్చే గ్రామీణ ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించి వారి ప్రాధాన్యత ఏంటో చెప్పకనే చెప్పారన్నారు. బీజేపీ పాలనలో వ్యవసాయ రంగం రైతాంగం నిరాధరణకు గురవుతుందన్నారు. కార్పొరేట్లకు మద్దతు ఇచ్చేలా ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి సబ్సిడీలు పెంచారన్నారు. ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేట్ సంస్థలకు లబ్ది చేకూరేలా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లిశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కేవీఎన్ మూర్తి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, పద్మ, సైదులు, స్టాలిన్, స్వామి, మోహన్‌రావు, లక్ష్మయ్య, గోపిలు




పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....**

మండల కేంద్రంలో సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బ్యాంక్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, అప్పయ్య, నబీసాహెబ్, తిరపయ్య, మహేష్, నాగేశ్వర్‌రావు, శేశయ్య, మైసయ్యలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

### – జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

**హుజూర్‌నగర్ ,జనవరి19,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సోమవారం జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ సలీమారంజాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళ అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ కంటి వెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎస్‌కే. మౌలానా, ఉపసర్పంచ శీలం ఆదెమ్మ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, వార్డు సభ్యులు అలీ, నాగలింగం, నాగమ్మ, చిన్నసైదులు, సాంభశివరావు, పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో....**

పట్టణంలోని 8వ వార్డు పరిధిలో ఉన్న గోవిందపురం కాలనీ వద్ద ఏర్పాటు చేసి కంటివెలుగు శిభిరాని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యధనుంజయలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కంటివెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి



పుష్పలత, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య,



ఒరుగంటి నాగేశ్వర్‌రావు, ములకలపల్లి రాంగోపి, దొంగరి మంగమ్మ, అమరబోయిన గంగరాజు, వైద్యసిబ్బంది డా. సుష్మ, డా. మల్లికా, శివకృష్ణ, ఏఎన్‌ఎం హేమావతి, సీఈవో సాయికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు ముద్దచర్మ వ్యాధి రాకుండా చర్యలు

**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 13, మనం న్యూస్‌:** పశువులకు ముద్దచర్మ వ్యాధి రాకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్‌చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. సోమవారం ప్రాంతీయ పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ.... పశువులకు ముద్దచర్మ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో చూపించి సంబంధిత వైద్యుల సలహ మేరకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. వ్యాక్సిన్, ఉచిత మందుల పంపిణీ కొరకు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి రూ. 50వేల రూపాయలు ఆర్థికసహకారం అందించారని మండల పశువైద్యాధికారి డా. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, డా. కేఎల్‌ఎన్‌రెడ్డి, డా. రూప్‌కుమార్, మమత, సిబ్బంది పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## – సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 13, మనం న్యూస్‌:** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేఖంగా ఇటీవల తెచ్చిన 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సీఐటీయూ కార్మికవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాబిన్నమైందని, ప్రభుత్వ రంగసంస్థలు నిర్వీర్యమైనాయన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేఖంగా ఏప్రిల్ 17న దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ముందు నిర్వహించనున్న కార్మిక మహప్రదర్శనలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి శీలం శ్రీను, రాంబాబు, రాధాకృష్ణ, సైదులు, వరలక్ష్మి, రామూర్తి, రన్‌మీయా, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



# చెట్ల నుండి కరెంట్ సప్లై చేస్తున్న అధికారులు

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 13(మనం న్యూస్):** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బాయ్స్ ఎస్సీ హాస్టల్ సమీపంలో చెట్ల నుండి అధికారులు కరెంట్ పంపిణీ చేస్తున్నది సత్యం. కానీ అసలు విషయం ఏమిటంటే ఒక కరెంట్ స్తంభానికి చుట్టుపక్కల ఉన్నటువంటి చెట్ల తీగలు మొత్తం అల్లుకుపోయి ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. దాని వలన కరెంటుకు అంతరాయం ఏర్పడటం వలన ఇంట్లో ఉన్నటువంటి విలువైన వస్తువులు కాలిపోయి ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



# ప్రతి ఇంటికి కమలం పువ్వు చేరేలా కార్యకర్తలు కృషిచేయాలి : కాసం

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు శక్తి కేంద్రం ఇంచార్జీ గజరాజు కాశీనాథ్ ఏర్పాటు చేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడ ఆత్మకూరు దశ దిశ ఏమిమారలేదని, రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారి మాత్రం అదేవిధంగా ఉందని అన్నారు. గ్రామాల్లో కమలం పువ్వు గుర్తును ప్రతి ఇంటికి చేరేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, బూతు అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, మజ్జిగ నరేష్, రాగటి మత్స్యగిరి, లోడి శ్రీశైలం, వివిధ మోర్చల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



# కార్పోరేట్ ఆసుపత్రులను తలదన్నే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి




**భువనగిరి, ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** కార్పోరేట్ ఆసుపత్రులను తలదన్నే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ఎన్‌సిడి మందుల కిట్లను పేషంట్లకు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గత సమైక్య పాలనలో త్రాగునీటి సమస్యల వలన ప్రజలు అనారోగ్యం పాలయ్యారని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్నాక ప్రాణాంతకంగామారి కిడ్నీ సమస్యలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించి పేదప్రజలకు సరైన వైద్యం అందించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9డయాలసిస్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య రంగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడ విస్తరించడం వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడ ప్రసూతి సేవలు ఎక్కువయ్యాయని, ప్రజల ఇబ్బందులు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 102డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసి అన్ని వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను అందరం ఉపయోగించుకోవాలని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం ఒక వరం లాంటిదని, ఎలాంటి ఖర్చు, ఇబ్బంది లేకుండా డయాలసిస్ సేవలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్‌డివో భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నిర్మల, జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, కొల్పుల అమరేందర్, జిల్లా వైద్య అధికారి డా.మల్లికార్జున్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**భువనగిరి, ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్‌హాల్‌లో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి 51 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులలో రెవిన్యూశాఖ 40, మున్సిపాలిటీలు 2, విద్యాశాఖ 2, జిల్లా పంచాయతీ అధికారి 3, పోలీస్‌శాఖ 2, ఫారెస్ట్ ఎంప్లాయ్‌మెంట్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ 55వేల రూపాయల చెక్కును సోమవారం సర్పంచ్ గనగాని మాధవి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్‌లు కోల కళమ్మ రమేష్‌గౌడ్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర శోభ వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్ష,కార్యదర్శులు జక్కు మల్లారెడ్డి, మక్తాల నర్సయ్యగౌడ్, మండల నాయకులు గుడ్డేటి శ్రీను, నాతి స్వామిగౌడ్, మాదా సత్తయ్యగౌడ్, వార్డుసభ్యులు ఎలబోయిన శ్రీశైలంముదిరాజ్, అంజమ్మ, కోల గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి:

## గౌడుకొండ్ల గ్రామ సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్

చింతపల్లి ఫిబ్రవరి 13(మనం న్యూస్): సమాజంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగను సద్వినియోగం చేసుకోవాలనిస్థానిక సర్పంచి కొండూరి శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ......సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీటీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: సర్పంచి శ్రీదేవి శ్రీనివాస్

### .....విద్యార్థులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణిత పుస్తాకాలు అందజేత

**చింతపల్లి ఫిబ్రవరి 13(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులందరూ లక్ష్య సాధన కోసం కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చల్లం పాండురంగా రావు ఆధ్వర్యంలో గణితం పుస్తాకాలను సోమవారంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......ఆధ్యాపకులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని వాటిని ఆచరణలో పెట్టుకోని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజనరాష్ట్ర నాయకులు కొండూరి పవన్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఎంసీ ఛైర్మన్ జంగయ్య, వార్డు సభ్యులు ఎండి.రఫీయా, బాణాల దయాకర్, ఆకుతోట నరసింహ పాల్గొన్నారు.




# హత్-సే-హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి: ఎంపీపీ భవానీ పవన్ కుమార్

### ....ఈ నెల 15 నుంచి గొడుకొండ్లలో ప్రారంభం కానున్న పాద యాత్ర



**చింతపల్లి ఫిబ్రవరి 13(మనం న్యూస్):** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో ఈ నెల 15 నుంచిహత్-సే హత్ జోడో పాద యాత్రను ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ....సంక్షేమాన్ని విస్మరించి కేవలం రాజకీయ లబ్ధి కోసం కాలయాపన చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు చింతపల్లి మండలంలోని అన్నీ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్‌గొడుకొండ్ల గ్రామశాఖాధ్యక్షుడు ఎండి.ఖలీల్, పోలిశెట్టి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# మైనార్టీ కార్పొరేషన్ లోన్లు విడుదల చేయాలి



**నల్గొండ, ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 యేండ్లు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మైనారిటీ కుటుంబాలకు ఎలాంటి లోన్స్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది మైనార్టీ ముస్లింలకు వెంటనే సబ్సిడి లోన్స్ ఇప్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ గారికి వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా గారు మాట్లాడుతూ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అప్లికేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో బీజేపీ మైనార్టీ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగ కార్యాలయంని ముట్టడి కి పిలుపునిస్తాం అని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు . అదేవిదంగా మైనార్టీ కుటుంబాలు జీవనోపాధి కొరకు ఏదైనా ఒక చిన్న వ్యాపారం పెట్టుకోవాలంటే బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడం చేత మైనార్టీ ముస్లిం సోదరులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మైనార్టీ సోదరులకు సబ్సిడీ లోన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం చేత, ప్రైవేటు వడ్డీ వ్యాపారూల దగ్గర రుణాలు తీసుకొని ఆ యొక్క రుణాలకు వడ్డీలు కట్టలేక పోతున్నారు. అదేవిధంగా మైనారిటీ ముస్లిం ప్రజలు కిరాయి ఇంట్లో ఉంటూ కిరాయి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు, తినడానికి తిండి కూడా లేని పరిస్థితుల్లో వాళ్ళు జీవనం సాగిస్తా ఉన్నారు వారి యొక్క స్థితిగతులను చూసినట్లయితే చాలా దుర్భరమైన జీవితాలను అనుభవిస్తా ఉన్నారు కాబట్టి వెంటనే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలని చెప్పి డిమాండ్ చేస్తా ఉన్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం మహేష్ గారు,మహమ్మద్ జావీద్ గారు, షోయబ్ గారు పాల్గొన్నారు.....

# అందరి వాడు

(మొదటి పేజీ తరువాయి)

నిలస్తుంటాడు. అన్ని వర్గాల వారు కూడా మనసు నిండా మన్ననను అనుక్షణం కురిపిస్తాడు. తనదైన శైలిలో తన వంతుగా సహాయసహకారాలు అందిస్తు నేనున్నాని అన్ని విషయాల్లో అండగా నిలుస్తున్న వ్యక్తి.... బిఆర్ఎస్ నేత ఎస్ఆర్ యువసేన అధ్యక్షుడు శనగాని రాంబాబు గౌడ్.... 50వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం..... కాలేజిలో చదుతున్న దశలోనే ఎన్ఎస్‌యుఐ కార్యదర్శిగా పార్టీలో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాడు.... స్వతహగా రియల్ ఎస్టేట్ రంగంలో పని చేసుకుంటు కష్టపడి అంచలంచలుగా ఎదిగాడు. ఈ రంగంలో ఉంటునే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో అప్పటి శాసన సభ్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి కిరణ్‌కూమార్ రెడ్డి సూర్యాపేట నూతన వ్యవసాయ మార్కెట్ ప్రారంభించిన రోజుల్లో శనగాని పనితీరును చూసి మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు.... అప్పటి నుండి ప్రజా సేవలో తరచు ఎదోఒక సామాజిక కార్యక్రమాలు చేస్తు పట్టణంలో పేరొందిన నాయకుల్లో ఒకరిగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన రాజకీయ గురువైన.... కట్కురి గన్నారెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఆశీస్సులతో అప్పటి నుండి తనదైన శైలీలో సేవా కార్యక్రమాలు చేస్తు పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో ముందు వరుసలో ఉండి పని చేసుకుంటు గుర్తింపు తెచ్చుకుంటున్నాడు.....

**గెలిచిన.. ఓడిన ప్రజలే తన బలం....**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి ఆశీస్సులతో పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్‌గా పోటి చేసేందుకు అవకాశం కలిపించడం జరిగింది. అయితే స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా గెలుపు ఓటములు సమానంగా స్వీకరించే వ్యక్తి ప్రజలే తన బలమని సన్నిహితులతో చెబుతుంటారు. అంతేకాకుండా ఎక్కడా కూడా తన సేవా కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తు పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# యదేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు పగలు రాత్రి అనే తేడా లేకుండా యదేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

**ప్రభుత్వ భూములను తవ్వితే చర్యలు తప్పవు:సంతోష్ కిరణ్ ఎమ్మార్వో అనంతగిరి**




ఈ విషయమై మండల తహశీల్దార్ సంతోష్ కిరణ్ ను వివరణ కోరగా ప్రభుత్వ భూములను అక్రమంగా తవ్వితే చర్యలు తప్పవని అన్నారు ప్రభుత్వ భూములను పరిశీలించి తవ్విన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం

# పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆధారంగా విచారణ చేపడతారని, వేలిముద్రలు తీసుకున్న తర్వాతనే అభ్యర్థుల్ని గ్రౌండ్లోకి అనుమతిస్తారని అన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్.ఐ శారీక దేహదారుఢ్య పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ క్రింది సూచనలు తప్పకుండా పాటించాలి.

రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి వారు జారీ చేసిన అనుమతి / సమాచార పత్రం తమ వెంట తీసుకురావాలి.

అభ్యర్థి స్వీయా సంతకముతో కూడిన పార్టు 2 అప్లికేషన్ ఫామ్

తమ స్వీయా సంతకాలతో కూడిన కుల ధ్రువీకరణ పత్రం నకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడి ఉండాలి.

అభ్యర్థి సీయా సంతకము కలిగిన మాజీ సైనిక దృవ పత్రం ( పీపీటీ / డిచార్జీ బుక్ ) /నో అబ్జెక్షన్ సర్టిఫికేటు ( ఇంకా సర్వీసు నుండి డిచార్జ్ కానివారికి)

అభ్యర్థి స్వీయా సంతకముతో కూడిన ఏజన్సీ ఏరియా సర్టిఫికేటు ఫర్ ఆదివాసి, షెడ్యూల్డు తెగ జీఓ ఎంఎస్ 24, ట్రైబల్ వెల్ఫేర్ ( ఎల్‌టీఆర్ 1 ) డిపార్టుమెంటు తేది: 12-06-2018 ప్రకారంగా జారీచేయబడింది.

అభ్యర్థులు వారికి ఉద్దేశించిన తేదీలలో మాత్రమే శారీరక మరియు దేహాదారుఢ్య పరీక్షలకు హాజరు కాగలరు.

అభ్యర్థులు పరీక్ష నిర్వాహాణ కేంద్రంలోకి ప్రవేశించిన తరువాత అన్ని రకాల పరీక్షలు ముగిసిన తరువాతనే బయటకు అనుమతిస్తారు. కావున అభ్యర్థులు అందుకు తగిన విధంగా సంసిద్ధులై రాగలరు.

అభ్యర్థులు తమ వెంట దుస్తులు ఆహార పానీయాలు వంటి అత్యవసరమైనవి మినహా ఎటువంటి విలువైన లేదా నిషేదిత వస్తువులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవు.

అభ్యర్థులు ప్రతీ ఈవెంట్ వద్ద మరియు పరిశీలన కేంద్రాల వద్ద ఓర్పుతో ' క్యూ ' పద్ధతిని పాటించాలి

సెల్ఫోన్లు మరియు ఎటువంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులు అనుమతించడబవు.

మహిళా అభ్యర్థులు తమ వాస్తవిక ఎత్తును ప్రభావితం చేయు ఎలాంటి అభ్యంతరకర శిరోజాలం మరియు గాజులు ధరించి పరీక్షకు హాజరుకారాదు.

బయోమెట్రిక్ పద్దతిలో అభ్యర్థుల పరిశీలన ఉన్నందున చేతి వేళ్లకు గోరింటాకు లేదా ఇతర రంగులు వేసుకుని రాకూడదు. పరీక్ష నిర్వాహణలో ప్రతి అభ్యర్థి అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించవలెను.